Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 156 | శనివారం 22తత నవంబరు 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50



## శ్రీవారిని దర్శించుకున్న భారత రాష్ట్రపతి



## నేడు పుట్టపర్తికి రాష్ట్రపతి

**పుట్టపర్తి, సూర్యవాస్తవం:** శ్రీ సత్య సాయి బాబా శతజయంతోత్సవాల నేపథ్యంలో 22న శనివారం పుట్టపర్తికి విచ్చేస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్మ, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు, పర్యటించనున్నారు. వీరి భద్రతా ఏర్పాట్ల గురించి బందోబస్తు నిమిత్తం విచ్చేసిన, ట్రైనీ ఐపీఎస్ లతోపాటు, అడిషనల్ ఎస్పీలు, డిఎస్పిలు, సిఐ, ఎస్ఐలకు, అనంతపురం రేంజ్ డీఐజీ డాక్టర్ షిమోసి ఐపీఎస్, జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ సమీక్షా సమావేశం నిర్వహించి భద్రతపై దిశా నిర్దేశం చేశారు.

# పల్లకీపై సిరులతల్లి






## కనులవిందుగా సత్యసాయి
# శతజయంతి మహోత్సవాలు

**శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, నవంబర్ 19, సూర్య వాస్తవం:** శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి మహోత్సవాల సందర్భంగా ప్రశాంతి నిలయంలో జరుగుతున్న శ్రీ సత్య సాయి ప్రపంచ సదస్సు రెండో రోజు ఉదయం కార్యక్రమం ఆధ్యాత్మిక స్ఫూర్తితో ప్రారంభమైంది,వ్యక్తిని లయపరచడం అనే అంశంతో ప్రారంభమైన ఈ సమావేశం, పరిమిత వ్యక్తిత్వాన్ని దాటి అనంత దైవిక సాన్నిధ్యాన్ని అనుభవించే పథంలో లోతైన ఆత్మచింతనను కలిగించింది. ఉదయం కార్యక్రమం వైదిక మంత్రాల గంభీరఘోషతో ప్రారంభమై సాయి కులవంత్ మందిరం పవిత్రతతో నిండిపోయింది. శ్రీ సత్య సాయి గ్లోబల్ కౌన్సిల్ (ఎస్ ఎస్ ఎస్ జి సి), శ్రీ సత్య సాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ రెండు రోజుల ప్రపంచ సదస్సులో 45 దేశాల నుండి 2500 మందికి పైగా ప్రతినిధులు పాల్గొంటున్నారు. మిస్ సరీతా అయ్యర్ తన ఆధ్యాత్మిక సందేశంలో "భక్తి" యొక్క మర్మాన్ని అందంగా వివరించారు. దైవ మహిమను, దైవ కరుణను నిజంగా గుర్తించిన క్షణమే భక్తి పుడుతుందని ఆమె పేర్కొన్నారు. గజేంద్ర మోక్షం ప్రసంగంలోని

- మిగతా 2లో..

## మూడు దశాబ్దాలుగా
# రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నా

- ఆ వ్యాపారాన్ని నా పిల్లలు సైతం కొనసాగిస్తున్నారు
- అందులోనై నిజాయితీగానే క్రయ, విక్రయాలు చేశాం
- జీవితంలో మద్యం అన్న మాటకు చోటు లేదు
- అవాస్తవాలతో తమ కుటుంబంపై బురదజల్లడం అన్యాయం
- ఏసీబీ కోర్టులో న్యాయమూర్తి ముందు చెవిరెడ్డి ఆవేదన

**అమరావతి, సూర్య వాస్తవం:** 'బతకడానికి మూడు దశాబ్దాలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటున్నా.. నాకు తెలిసిందల్లా రికార్డులు పక్కగా వున్న భూములను కొనడం, అమ్మడం మాత్రమే. అందులో కూడా నీతిగానే క్రయ, విక్రయాలు సాగించాము తప్ప ఎవరినీ మోసం చేయలేదు.. ఎవ్వరికీ అన్యాయం చేయలేదు.. అదే వ్యాపారం ఇప్పుడు నా పిల్లలు కొనసాగిస్తున్నారు.. రియల్ ఎస్టేట్ రంగంలో ఎంతో కొంత సంపాదిస్తే దానిని లిక్కర్ వ్యాపారంతో సంపాదించామని.. కోట్లు కూడబెట్టు కున్నామని కట్టుకథలు అల్లడం.. ఎవ్వరికి నచ్చినట్టు వారు పత్రికల్లో పతాక శీర్షికల్లో ప్రచురించడం మనసుకు బాధ కలిగిస్తోంది.. లిక్కర్ ఆదాయంతో సంపాదించిన ఆస్తులను ప్రభుత్వం జప్తు

- మిగతా 2లో..



## మహారాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

**శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, నవంబర్ 22, సూర్య వాస్తవం:** మహారాష్ట్ర ముఖ్యమంత్రికి శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ బిజెపి నాయకులు ఎస్ విష్ణువర్ధన్ రెడ్డి. ముఖ్య మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.



## మూడు దశాబ్దాలుగా
# రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నా

(మొదటిపేజీ తరువాయి)

ఇందులో ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే తాతల కాలం నుంచి (100 ఏళు ్లకు పైగా) వారసత్వం కింద వస్తున్న తుమ్మలగుంటలోని ఇళ్లను కూడా జప్తు చేస్తున్నట్టు చెబుతున్నారంటే.. ఎవ్వరిని ఏమనాలి.. ఏమనుకోవాలి.. ఎవ్వరి కళ్లలో ఆనందం కోసం ఇదంతా చేస్తున్నారో తెలియ డం లేదు.. నా కుటుంబంలో తండ్రిని, తమ్ముడుని మా నుంచి దూరం చేసిన లిక్కర్ జోలికి జీవితంలో వెళ్లనని మా అమ్మకు మాట ఇచ్చా.. ఎవ్వరు ఎన్ని చెప్పినా లిక్కర్ ముట్టలేదు.. లిక్కర్ వ్యాపారం చేయలేదు. లిక్కర్ వల్ల వచ్చే ఆదాయం పొందలేదు.. ఏదైతే నా జీవితంలోకి రాకూడదని భావించానో అదే లిక్కర్ కేసులో అక్రమంగా పెట్టి అన్యాయంగా హింసిస్తున్నారు.. అబద్దపు రాతలు, అసత్యపు ప్రచారాలతో మా కుటుంబంపై బురద జల్లడం అన్యా యం..మీరు ఎంత కాలం జైల్లో పెట్టి నన్ను బాధపెట్టాలని అనుకున్నా అంతకాలం జైల్లో ఉండే ధైర్యం, శక్తి నాకు ఆ భగవంతుడు ఇచ్చాడు.. అయితే అందులోని వాస్తవాలు బయటకు చెప్పిన తరువాతనే శిక్ష అనుభ వించాలని మీ ముందు మాట్లాడుతున్నా" అంటూ అక్రమ మద్యం కేసులో 157 రోజులుగా జైలు శిక్ష అనుభవిస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి విజయవాడ ఏసీబీ కోర్టులో న్యాయ మూర్తి ముందు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కోర్టులో చెప్పిన మాటలన్నింటినీ బహిరంగ లేఖ ద్వారా మీడియాకు విడుదల చేశారు. తనపై పెట్టిన అక్రమ కేసులు, అడ్డగోలు రాతలు, అబద్దపు ప్రచారాలకు కాలమే సమాధానం చెబుతుందని, న్యాయస్థానాలపై తమకు నమ్మకం ఉందని, ఆలస్యమైనా సరే న్యాయమే గెలుస్తుందన్న నమ్మకంతో వున్నట్టు కోర్టు ముందు వెల్లడించారు. అధికార పార్టీకి చెందిన వారు ప్రతిపక్షంలో యాక్టీవ్‌గా వున్న తనలాంటి వారిపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడి అసత్యపు ప్రకటనలు చేస్తే అర్థం ఉంటుంది గానీ ఉన్నత చదువులు చదివి పారదర్శకంగా రాజ్యాంగ పరిరక్షకులుగా పనిచేయాల్సిన ఉన్నతాధికారులు అధికార పార్టీ వారిని సంతృప్తి పరచడానికి అసత్యపు మాటలతో కక్ష్య సాధింపులకు పాల్పడటం చూస్తుంటే ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బ్రతికుందా.. అన్న అనుమానం కలుగు తోందని కూడా ఆ లేఖలో పేర్కొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న భారత రాష్ట్రపతి

**తిరుమల, సూర్యవాస్తవం:** శ్రీ వేంకటేశ్వరస్వామివారిని శుక్రవారం ఉదయం భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము దర్శించుకున్నారు.ముందుగా పద్మావతి విశ్రాంతి భవనం నుండి బయలు దేరిన ఆమె తిరుమల క్షేత్ర సంప్రదాయాన్ని పాటిస్తూ శ్రీభూ వరహస్వామివారిని దర్శించుకున్నారు.అక్కడి నుంచి శ్రీవారి ఆలయానికి చేరుకున్న రాష్ట్రపతికి టిటిడి ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో శ అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి సాదరంగా అహ్వానించగా, అర్చక బృందం ఆలయ మర్యాదలతో ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. ఆలయంలో ధ్వజస్తంభానికి నమస్కరించిన అనంతరం గౌ౹౹ రాష్ట్రపతి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆమె వెంట రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఉన్నారు.అనంతరం రంగనాయకుల మండపంలో రాష్ట్రపతికి వేదాశీర్వచనం చేశారు. ఛైర్మన్, ఈవో శ్రీవారి చిత్ర పటాన్ని తీర్థప్రసాదాలను, టీటీడీ 2026 క్యాలెండర్, డైరీలను రాష్ట్రపతికి అందజేశారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి జానకి దేవి భాను ప్రకాష్ రెడ్డి, సీవీఎస్వో మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వేంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, ఇతర జిల్లా అధికారులు కూడా పాల్గొన్నారు.



## కనులవిందుగా సత్యసాయి
# శతజయంతి మహోత్సవాలు

(మొదటిపేజీ తరువాయి)

అంతర్లీనార్థాన్ని వివరిస్తూ పూర్ణ సమర్పణ, నిర్మలమైన శరణాగతి ఉన్నచోట భగవంతుడు ఎలా వెంటనే ప్రత్యక్షమై రక్షి స్తాడో అద్భుతంగా వివరించారు. ఆమె సందేశం మొత్తం సభలో ఆత్మనివేదన, భక్తి భావాలను మరింత పెంచింది. ఆకట్టుకున్న శ్రీ సత్య సాయి గ్లోబల్ కౌన్సిల్ యంగ్ అడల్ట్స్ సంగీత సమర్పణ... తరువాత శ్రీ సత్య సాయి గ్లోబల్ కౌన్సిల్ యువత విభాగం సమర్పించిన హృదయం కదిలించే సంగీతార్పణ భక్తి వాతావరణాన్ని మరింత గాఢం చేసింది.



**శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ట్రస్టీ డా. వీ. మోహన్ ప్రసంగం....**

శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ట్రస్టీ డాక్టర్ వీ. మోహన్ సందేశం అనంతరం, సదస్సు ప్రధాన అంశాలపై లోతైన ఆలోచనలకు ప్రేరేపించే ఆడియో–విజువల్ ప్రదర్శనను చూపించారు. పుట్టపర్తి మాత్రమే భగవాన్ వారి యొక్క జన్మభూమి అని, వారు ఇక్కడి నుంచే అనేక కార్యక్రమాలు చేపట్టడం వల్ల పుట్టపర్తి కర్మభూమి గా కుడా ఎప్పటికీ విలసిల్లుతుంది అని డాక్టర్ వి మోహన్ చెప్పారు. భగవాన్ వారు సూచించిన సేవా మార్గం లో ప్రతిఒక్కరూ ఈ సందర్భంగా పునరంకితం కావాలని, అదే ప్రతి ఒక్కరూ స్వామి వారికి ఇవ్వగలిగిన పుట్టినరోజు గిఫ్ట్ గా అభివర్ణించారు.

**అశోక్ చవాన్, రాజ్యసభ సభ్యుడు మాజీ మహారాష్ట్ర ముఖ్యమంత్రి, డా. భగవత్ కరాడ్, రాజ్యసభ సభ్యుడు, సిందూరా రెడ్డి, ఎమ్మెల్యే పుట్టపర్తి, డా. జి. గీతా రెడ్డి, తెలంగాణ మాజీ శాసన సభ్యురాలు..**

ముందుగా ఆర్.జె. రత్నాకర్, మేనేజింగ్ ట్రస్టీ శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్, విశిష్ట అతిధులందరికీ హృదయపూర్వక స్వాగతం తెలిపారు,నిమిష్ పాండ్యా, (ఆల్ ఇండియా ప్రెసిడెంట్ ఎస్ ఎస్ ఎస్ ఎస్ ఓ వైస్ చైర్మన్ ఎస్ ఎస్ ఎస్ జి సి) తన స్వాగత సందేశంలో ప్రశాంతినిలయం కు రావడం వల్ల, శ్రీ సత్య సాయి సేవా సంస్థలు ద్వారా సేవలో పాల్గొనడం వల్ల ప్రతిఒక్కరూ మార్పు చెంది తమ జీవితాల్ని ఉన్నతంగా తీర్చి దిద్దుకోవడానికి దోహద పడుతుందని తెలియ చేశారు. అశోక్ చవాన్ తన హృదయపూర్వక అనుభవాలను పంచుకున్నారు, తానూ పలు ఏళ్లుగా తన పదవికి సంబంధం లేకుండా, కేవలం భక్తుడిగా మాత్రమే పుట్టపర్తిని సందర్శిస్తూ వచ్చానని తెలిపారు. ఒకసారి అకస్మాత్తుగా వచ్చిన సందర్శన తనలో మరింత వినమ్రతను, భక్తిని పెంచిందని భావోద్వేగంతో గుర్తుచేసుకున్నారు. తాను 55 సంవత్సరాలుగా పుట్టపర్తి వస్తున్నానని, భగవాన్ బాబా వారి ఆశీస్సులు తనకు ఎంతగానో దోహదపడ్డాయని, కాపాడాయని అయన పేర్కొన్నారు. ఇప్పటికీ బాబా వారు రక్షిస్తూనే ఉన్నారని శ్రీ ఆషా చవాన్ పేర్కొన్నారు.

**మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దేవేంద్ర ఫడ్నవిస్ కీలక ప్రసంగం...**

ప్రశాంతినిలయంలో తొలిసారి ప్రసంగించిన ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తన కుటుంబం అనేక దశాబ్దాలుగా స్వామివారి భక్తులు అని చెప్పి, పుట్టపర్తిలో ప్రతి చోటా స్వామి ప్రేమ, దివ్యసాన్నిధ్యం వెలిసిపోతుందని హృదయపూర్వకంగా పంచుకు న్నారు. స్వామివారు ప్రపంచానికి అందించిన శాశ్వత సందేసం "లవ్ ఆల్ సర్వ్ ఆల్ " తనతో పాటు తీసుకెళ్తానని పేర్కొన్నారు.

**ఒడిశా గవర్నర్ డా. కంభంపాటి హరి బాబు ప్రసంగం**

డా. హరి బాబు భగవాన్‌ను మానవతా దీప్తి, నిస్వార్థ సేవకు ప్రతిరూపం అని వర్ణించారు.స్వామివారి త్రివిధ సేవా యజ్ఞాలుశుద్ధజల ప్రాజెక్టులు,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, విలువల ఆధారిత విద్యా వ్యవస్థ,ఇవన్నీ ప్రపంచానికి ఆదర్శ నమూనాలని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శతజయంతి ఉత్సవాలను రాష్ట్ర వేడుకలుగా ప్రకటించడాన్ని డాక్టర్ కె హరిబాబు అభినందించారు. స్వామి బోధించిన ఏకత్వం, ప్రేమ, సేవనే మనం ఆచరించడం ఆయనకు అత్యుత్తమ నైవేద్యమని పేర్కొన్నారు.

**"శ్రీ సత్య సాయి జీవన ఉపాధి" కార్యక్రమ ప్రారంభం -100 ఆటోరిక్షాల పంపిణీ**

ఈ రోజు ముఖ్య విశేషంగా, కేరళ శ్రీ సత్య సాయి సేవా సంస్థలు చేపట్టిన "శ్రీ సత్య సాయి జీవన ఉపాధి కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, కేరళ రాష్ట్రానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం విశిష్ట అతిథుల హస్తాల ద్వారా జరిగి, సేవ, సాక్షాత్కార, శక్తివంతతలకు ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమం లో భాగంగా ఈ రోజు ఆర్థికంగా వెనుకబడిన అయిదు గురికి ఆటోరిక్షాల పంపిణీ చేశారు. ఈనాటి కార్యక్రమం లో శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ట్రస్టీలు కూడా పాల్గొన్నారు.

# పల్లకీపై సిరుల తల్లి

**తిరుచానూరు, సూర్యవాస్తవం:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐదో రోజు శుక్రవారం ఉదయం చిరుజల్లుల మధ్య, ఆహ్లాదకర ఆధ్యాత్మిక వాతావరణంలో అమ్మవారు మోహినీ అలంకారంలో పల్లకీలో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. అమ్మవారి మోహినీ అవతారం భౌతికంగా జగన్మోహకత్వాన్నీ, ఆధ్యాత్మికంగా మాయాతీతశుద్ధ సాక్షాత్కారాన్ని ఏక సమయంలోనే సిద్ధింపజేస్తోంది. ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు శ్రీ కృష్ణస్వామి మండపంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు వసంతోత్సవం నిర్వహిస్తారు.



**గజ వాహనం**

బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాత్రి 7 నుండి 10 గంటల వరకు శ్రీ పద్మావతి అమ్మవారు విశేషమైన గజ వాహనంపై భక్తులకు కనువిందు చేయనున్నారు.

వాహనసేవలో జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ హరేంద్రనాథ్, ఏఈవో శ్రీ దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీ రమేష్ టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీ చలపతి, శ్రీ సుభాష్, ఆలయ అర్చకులు శ్రీ బాబు స్వామి, పలువురు అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐదో రోజు శుక్రవారం రాత్రి శ్రీ పద్మావతి అమ్మవారు గజ వాహనంపై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతుండగా మంగళ ´వాయిద్యాలు, భక్తుల కోలాటాల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు అభయ మిచ్చారు. రాత్రి 7 గంటలకు వాహనసేవ ప్రారంభమైంది. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని సేవించుకున్నారు వాహనసేవల్లో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి, జీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, చంద్రగిరి ఎంఎల్ఏ శ్రీ పులివర్తి నాని, టిటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ సుచిత్ర ఎల్లా ఎన్. సాంబశివరావు, జి.భానుప్రకాశ్ రెడ్డి, జేఈవో వి. వీరబ్రహ్మం, తిరుపతి కలెక్టర్ వేంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## పేదల ఇళ్ల నిర్మాణాలు ఆగిపోవడానికి

# చంద్రబాబు ప్రభుత్వమే ప్రధాన కారణం

**- జగనన్న హౌసింగ్ కాలనీ పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలి - వైసీపీ శ్రేణులు ఆర్డీవోకు వినతి**





**పులివెందుల - సూర్య వాస్తవం, నవంబర్ 21:** జగనన్న హౌసింగ్ కాలనీ లో పేదల ఇళ్ల నిర్మాణాలు ఆగిపోవడానికి చంద్రబాబు ప్రభుత్వమే ప్రధాన కారణం అని,గృహ నిర్మాణాలు వెంటనే ప్రారంభించక పోతే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో పోరాటం మరింత తీవ్రతరం చేస్తామని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, పేర్కొన్నారు. శుక్రవారం వైయస్ మనోహర్ రెడ్డి అధ్యక్షతన చైర్మన్ వరప్రసాద్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప ,పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ వైకాపా ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ మహిళ కౌన్సిలర్లు కో ఆప్షన్లు, వైసీపీ శ్రేణుల ఆధ్వర్యంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్యకు వినతి పత్రాన్ని అందించారు. వైసీపీ శ్రేణులు మాట్లాడుతూ పులివెందుల పురపాలక పరిధి లో పేదల గృహ నిర్మాణాల కోసం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న మెగా హౌసింగ్ కాలనీ పై చంద్రబాబు ప్రభుత్వం అవలంబిస్తున్న కక్షపూరిత ప్రజావ్యతిరేక నిర్లక్ష వైఖరి ని నిరసిస్తూ పేదల కోసం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని వెంటనే పూర్తి చేయుటకు ప్రభుత్వం తరుపున అఫిడవిట్ దాఖలు చేసి జగనన్న హౌసింగ్ కాలనీ పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని ప్రార్థిస్తూ, లేని పక్షం లో ప్రజల తరుపున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో పోరాటం ఉధృతం చేస్తామని తెలియచేయడం జరిగింది. లబ్ధిదారుల ( కాంట్రిబ్యూషన్ )వంతుగా జమ 35 వేల రూపాయల డబ్బు పై లేనిపోని ఆరోపణలు చేస్తూ లబ్ధిదారులను భయాందోళనకు గురిచేస్తున్న టీడీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని, వారు జమ చేసిన డబ్బు మునిసిపల్ కమిషనర్ ఖాతాలో ఉన్నాయనే వాస్తవాన్ని ప్రజలకు తెలియచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, మునిసిపల్ కమిషనర్తో ప్రజలకున్న సందేహాలను నివృత్తి చేయించాలని కూటమి ప్రభుత్వం నిర్వాకం వలన సీవేజ్ లాంటి సదుపాయాలు పూర్తి కాకపోవడం వలన జగన్ ప్రభుత్వంలో పూర్తి అయిన 800 పై చిలుకు గృహాల్లో కూడా లబ్ధిదారులు గృహ ప్రవేశం చేయలేని పరిస్థితి, జగన్ హయాంలో దాదాపు 140 కోట్లతో ఈ కాలనీ లో రోడ్లు, విద్యుత్ లైన్లు,బోర్లు ,పైప్ లైన్లు, డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పనులకు శ్రీకారం చుట్టి దాదాపు 75 శాతం పనులు పూర్తి చేస్తే, ఆ కాంట్రాక్టర్ కు కూడా బిల్లులు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరిగింది,ఈ కూటమి ప్రభుత్వ బిల్లులు విడుదల చేయకుండా చేసిన నిర్వాకం వలన సీవేజ్ లాంటి పనులుపూర్తి చేయకుండా కాంట్రాక్టర్ చేతులెత్తడంతో పూర్తి స్థాయిలో నిర్మాణాలు పూర్తి అయిన గృహాల్లో కూడా అబ్ధిదారులు గృహప్రవేశం చేసే పరిస్థితి లేకుండా చేసింది ఈ చంద్రబాబు ప్రభుత్వం అని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీస్, కోఆప్షన్ చంద్రమౌళి, నూర్ భాషా సంఘ అధ్యక్షుడు ఓ రసూల్ చంద్రమౌళి, విద్యార్థి విభాగం నాయకులు జస్వంత్ నాని, గ్రూప్ ఆఫ్ టెంపుల్ చైర్మన్ సుదీకర్, మహిళ కౌన్సిలర్లు లక్ష్మీ భార్గవి లక్ష్మీ ప్రసన్న కాంతమ్మ రాజేశ్వరి గుల్జార్ బేగం, సలీమా, ఖాదర్, రాజశేఖర్, కౌన్సిలర్లు, అభిమానులు, పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యల కోసం ఆదాలతు

**- ముఖ్య అతిథిగా చైర్ పర్సన్ రిటైర్డ్ జడ్జి శ్రీనివాస ఆంజనేయ మూర్తి**

**- మీ సమస్యను మా సమస్యగా భావించి తప్పకుండా న్యాయం చేస్తాం - ఆర్థిక సభ్యులు మధు కుమార్**



**పులివెందుల - సూర్య వాస్తవం, నవంబర్ 21:** విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదు పరిష్కారానికి తాము ఎల్లప్పుడు కూడా అందుబాటులో ఉంటాం సాంకేతిక సభ్యులు శ్రీనివాస్ బాబు దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరిస్తాం విజయలక్ష్మి ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అహర్నిశలు పనిచేస్తున్నామని అందులో భాగంగానే విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం ఏర్పాటు చేశామని చైర్ పర్సన్ రిటైర్డ్ జడ్జి శ్రీనివాస ఆంజనేయ మూర్తి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని డివిజన్ ఆఫీస్ కాంపౌండ్ ఆవరణలో విద్యుత్ ప్రజా కళా వేదిక వద్ద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస ఆంజనేయమూర్తి మాట్లాడుతూ నిరంతరం విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుతు పంపిణీ చేస్తూ ఎక్కడ కూడా సమస్యలు లేకుండా విధులు నిర్వహిస్తున్నామని అలాగే నిత్యం రైతులు, కస్టమర్లతో కూడా సమావేశాలు నిర్వహిస్తూ వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామని విద్యుత్తు వినియోగదారులు కూడా మాకు సహకరించి మీ సమస్యల పైన తెలిపితే తప్పకుండా న్యాయం చేస్తామని తెలిపారు. ఇంకా ఎవరైనా వినియోగదారులు దీర్ఘకాలిక సమస్యలు ఉంటే రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే వెంటనే సమస్యలను పరిష్కరించే విధంగా అడుగులు వేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.బి.ఆర్.ఎస్ సంబంధించిన అధికారులు, డి ఈ ప్రసాద్ రెడ్డి, ఏడి ఈ గురు మోహన్ రెడ్డి, ఏడి సుధాకర్ రెడ్డి, ఏ ఏ ఓ ఆఫీసర్ విజయలక్ష్మి, టెక్నికల్ డిపార్ట్మెంట్ ఏఈ హరిణి, ఏఈ జగదీష్ రెడ్డి, రమేష్ రెడ్డి, సబ్ ఇంజనీర్ జాఫర్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములలో క్లీన్ విలేజ్ ప్రతీ ఇంటి వద్ద చెత్త సేకరణ




**వేముల - సూర్య వాస్తవం, నవంబర్ 21:** వేముల మండలంలో స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా నేడు మండల కేంద్రంలోని స్థానిక వేముల గ్రామంలో ప్రత్యేక "క్లీన్ విలేజ్" కార్యక్రమం వేముల మండల డిప్యూటీ ఎంపీడీవో కుమార్ రంగయ్య ఆధ్వర్యంలో గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, చెత్త సేకరణలో ప్రజల్లో అవగాహన పెంచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, వేముల గ్రామాన్ని ప్రత్యేకంగా ఎంచుకుని, ఉదయం 6 గంటల నుండి గ్రామంలో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించినట్లు డిప్యూటీ ఎంపీడీఓ తెలిపారు. గ్రీన్ అంబాసిడర్స్, గ్రీన్ గార్డులు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి పొడి చెత్తను సేకరించి, సేకరించిన చెత్తకు బదులుగా ప్రతికిలోకి రెండు రూపాయల విలువలో నిత్యావసర వస్తువులను అందజేయడం "స్వచ్ఛ రథం" కార్యక్రమం ద్వారా జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు పూర్తిగా పరిశుభ్రత, చెత్త సేకరణ పట్ల అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యం అని ఆమె తెలిపారు. మండలంలోని అన్ని శాఖాధికారులు, గ్రామపెద్దలు, మహిళలు, విద్యార్థులు, స్థానికుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా జరిగిందన్నారు. గ్రామస్థులకోసం నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక క్లీన్ విలేజ్ కార్యక్రమం వేముల గ్రామ ప్రాంత పరిసరాల పరిశుభ్రతను కొనసాగించడానికి, సుసంస్కృత గ్రామ సమాజాన్ని నిర్మించడానికి దోహదపడుతుందని డిప్యూటీ ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కుమార్ రంగయ్య, సీనియర్ అసిస్టెంట్ ఉమా మహేశ్వరి, పంచాయతీ సెక్రెటరీ అరుణ్ కుమార్ నాయక్, పంచాయతీ సెక్రెటరీ వీరయ్య, ఎంఆర్సి రామాంజనేయరెడ్డి, ఆర్డబ్ల్యు ఎస్ఏఈ రమేష్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ కర్తవ్యం

**- బిటెక్ రవి**



**పులివెందుల - సూర్య వాస్తవం, నవంబర్ 21:** నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తున్నామని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి స్పష్టం చేశారు. పులివెందుల టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. ప్రజా దర్బార్కు తరలివచ్చిన ప్రజల నుండి బిటెక్ రవి స్వయంగా అర్జీలను స్వీకరించారు. కేవలం అర్జీలు తీసుకోవడమే కాకుండా, బాధితులతో ముఖాముఖిగా మాట్లాడి, వారి సమస్యల తీవ్రతను, పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. వారి కష్టాలను ఓపికగా ఆలకించి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రజల నుండి వచ్చిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, సంబంధిత శాఖల అధికారులతో బిటెక్ రవి మాట్లాడారు. ప్రజలు ఎంతో నమ్మకంతో ఇచ్చిన ప్రతి అర్జీని గౌరవించి, వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ.. "ప్రజా దర్బార్లో వచ్చిన ఏ ఒక్క అర్జీని కూడా నిర్లక్ష్యం చేయకూడదు. వ్యవస్థలో ప్రతి అధికారి తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలి. సమస్య పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగే పరిస్థితి రాకూడదు. ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందించడమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేయాలి," అని అన్నారు. తాము ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని బిటెక్ రవి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్డులలో సమస్యలకి పరిష్కారం

**- సమస్యల పరిష్కారానికి కృషి చేసిన బీటెక్ రవికి కృతజ్ఞతలు**



**పులివెందుల - సూర్య వాస్తవం, నవంబర్ 21:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో నెలకొన్న సమస్యలపై వార్డు ప్రజలు తుగుట్ల మధుసూదన్ రెడ్డికి తెలుపుగా, వెంటనే పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి తెలియజేయగా వెంటనే సమస్యల పరిష్కారానికి మార్గం చూపే విధంగా ప్రయత్నం చేయడం జరిగిందని వార్డు ప్రజలు బీటెక్ రవికి, మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వివరాలకి వెళితే తూగుట్ల మధుసూదన్ రెడ్డి పట్టణంలోని పలు కాలనీలలోని డ్రైనేజీ, వాటర్, రోడ్డు సౌకర్యాలపై ప్రజలు పడుతున్న అవస్థలపై నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవితో మాట్లాడగా ఆయన అధికారులతో ఈ సమస్యలపై చరవాణిలో మాట్లాడారు. అక్కడికి వచ్చిన ప్రజలకు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజలు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్త మృతి

**- ఆర్థిక సాయం చేసిన ఐసిడిఎస్ అధికారులు**



**కుప్పం - సూర్య వాస్తవం, నవంబర్ 21:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 19 వార్డులో అంగన్వాడీ కార్యకర్తగా పని చేస్తున్న వనిత శుక్రవారం అనారోగ్యం తో మృతి చెందింది. దీంతో కుప్పం ఐసిడిఎస్ సిడిపిఓ చంద్రకళకు అంగన్వాడీ కార్యకర్త వనిత చనిపోయిన విషయాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ జిమ్ దాము తెలిపారు. దీంతో ఐసిడిఎస్ సిడిపిఓ చంద్రకళ చనిపోయిన వనిత కుటుంబ సభ్యులను స్థానిక వార్డు కౌన్సిలర్ జిమ్ దాముతో కలిసి వారికి దహన ఖర్చుల నిమిత్తం 15000 రూపాయల నగదు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ జిమ్ దాముతో పాటు, 21 వ వార్డ్ కౌన్సిలర్ సురేష్ నేతలు చంద్రశేఖర్, రాధా, రేఖ విజయ్, అంగన్వాడి యూనియన్ నాయకులు అంగన్వాడి టీచర్లు, పాల్గొన్నారు.

## దోమల నియంత్రణ మనందరి బాధ్యత

- ప్రతి శుక్రవారం ఫ్రైడే-డ్రైడే నిర్వహించాలి
- జిల్లా మలేరియా అధికారి మనోరమ



**తొండూరు - సూర్య వాస్తవం, నవంబర్ 21:** తొండూరు మండల పరిధిలోని సంతకొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆగుడూరు లో జరుగుతున్న ఫ్రైడే డ్రైడే మరియు వైద్య శిబిరం కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేసి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన కార్మికులు బ్రిడ్జి నిర్మాణం పని నిమిత్తం ఆగుడూరు కు వచ్చిన కార్మికులకు దోమకాటుకు గురి కాకుండా తీసుకోవాలసిన జాగ్రత్తలు గురించి వివరించడమైనది. ఈ కార్యక్రమములో జిల్లా మలేరియా అధికారి. శ్రీమతి. మనోరమ మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతల సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్‌కు అందజేయాలి అని, ఎవ్వరికైనా మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికత్స అందించి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేసి గ్రామములోని ప్రజలందరికీ రక్తపరీక్షలు చెయ్యాలని, ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాదుల గురించి అవగాహన కల్పించాలని, తప్పని సరిగా ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తల దగ్గర టార్చ్ లైట్ తో లార్వాను గుర్తించాలని అని, ప్రతి ఒక్కరు దోమతెరాలు వాడలి అని, ప్రతి శుక్రవారం ఫ్రైడే-డ్రైడే నిర్వహించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని మనోరమ అన్నారు. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రమణ్యం, సూపర్ వైజర్ రాధా సి.హెచ్.ఓ. నందిశ్వర్ రెడ్డి ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గుత్తిలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుత్తి - సూర్య వాస్తవం, నవంబర్ 21:** గుత్తి పట్టణం అనంతపురం రోడ్డులో ఉండే తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఏ ర్పాటు చేసినటువంటి గ్రీవెన్స్, ప్రజా దర్బార్‌కు ముఖ్య అతిథులుగా పా ల్గొన్న గుంతకల్లు నియోజక వర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం పాల్గొని ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన గ్రీవెన్స్, ప్రజాదర్బార్‌లో వచ్చినటువంటి ప్రజల సమస్యలను వాటికి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే వీటిని సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ, ఎంఆర్ఓ, గుత్తి పట్టణ మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులు అలాగే గుత్తి పట్టణ, గుత్తి మండల ఎన్డిఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.



# భవన నిర్మాణ క్రమబద్దీకరణ పథకము

**గుత్తి - సూర్య వాస్తవం, నవంబర్ 21:** గుత్తి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము భవన నిర్మాణ క్రమబద్దీకరణ పథకము (బీపీస్) 2025 ను పై సూచిక 2 మేరకు మార్గదర్శకా లు జారీ చేసియున్నారు. సదరు పథకము ద్వారా పురపాలక సంఘం నుండి ఎటువంటి అనుమతులు పొందని భవనములకు, భవన నిర్మాణ అనుమతికి విరుద్ధముగా నిర్మించిన భవనములను క్రమబద్దీకరించు కొనవచ్చు. ఈ పథకము ద్వారా 1985 నుండి 31 ఆగస్ట్ 2025 మధ్య కాలములో నిర్మించిన భవనములను మాత్రమే క్రమబద్దీకరించ బడును. ఈ పథకమునకు చివరి తేదీ 11 మార్చి 2026 లోపు అనుమతులు పొందని భవనములకు, భవన నిర్మాణ అనుమతికి విరుద్ధముగా నిర్మించిన భవనములను క్రమబద్దీకరించుకోవ డానికి ప్రభుత్వం అవకాశం కల్పించడమైనది. ఈ పథకములో ఆమోదించబడిన లైసెన్సు టెక్నికల్ పర్సన్ ద్వారా కాని, స్వయముగా కాని అనుమతులు పొందని భవనములకు, భవన నిర్మాణ అనుమతికి విరుద్ధముగా నిర్మించిన భవనముల ను,ప్రాథమిక దరఖాస్తు ఫీజు రూ.10,000 చెల్లించి ఈ నో టిసు అందిన వెంటనే తేది: 11 మార్చి 2026 లోపు సంబంధిత యాజమాన్య హక్కు పత్రములతో https://bps.ap.gov.in/BPS/Login పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకొనవలెను. కావున పైన తెలిపిన బి.పి.ఎస్. పథకము మేరకు తేది: 11 మార్చి 2026 లోపు దరఖాస్తు చేసుకుని మీ అనుమతులు పొందని భవనములకు, భవన నిర్మాణ అనుమతికి విరుద్ధముగా నిర్మించిన భవనమును బి.పి.ఎస్ పథకం ద్వారా క్రమబద్ధీ కన చేసుకోవలసిందిగా తెలియచేయడమైనది. సదరు గడువులోగా దరఖాస్తు చేసుకోనని యెడల పథకం కింద జరిమానా విధించడానికి ముందుకు రాకపోవడం నియమం 3 ప్రకారం అనధికారికంగా నిర్మించిన భవనాన్ని నియంత్రించడానికి, జరిమానా విధించడానికి దరఖాస్తు చేయకపోతే, ఏ.అటువంటి అనధికార నిర్మాణాలు నిరంతర నేరంగా పరిగణించబడతాయి. చట్టం ప్రకారం జరిమానా విధించబడుతుంది. ప్రాంగణాన్ని మూసివేయడం, కూల్చివేయడం, క్రిమినల్ కేసులు దాఖలు చేయడం వంటి ఇతర అమలు చర్యలను చట్టం ప్రకారం కాంపిటెంట్ అథారిటీ ప్రారంభించాలి. పేర్కొన్న స్థలంలో భవనం మంజూరు చేసే అథా రిటీ తదుపరి భవన ఆమోదాల ను పరిగణించకూడదు. అనధికారికంగా లేదా మంజూరు చేయబడిన ప్రణాళికలకు విరుద్ధంగా భవనాన్ని నిర్మించడానికి బాధ్యత వహించే బిల్డర్, డెవలపర్‌ను బ్లాక్‌లిస్ట్ చేస్తారు. పై సదావకాశాని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సదరు సమాచారం ప్రతి ఇంటికి చేరేలా అవగాహన చేపట్టాలని వార్డు ప్లానింగ్ సెక్రెటరీలకు కమీషనర్ బి.జబ్బార్ మియా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టి.పి.ఓ మారుతి ప్రసాద్, టి.పి.బి.ఓ అప్పస్వామి, మున్సి పల్ సిబ్బంది పాల్గొన్నారు.



### పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు చేయకుండా

# విమర్శలు చేసుకోవడం సరైనది కాదు

- ప్రజల నివాసం ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కారం చూపండి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పులివెందుల ఇంచార్జి మనోహర్



**పులివెందుల - సూర్య వాస్తవం, నవంబర్ 21:** పులివెందుల నియోజకవర్గం పరిధిలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయకుండా విమర్శలు చేసుకోవడం, పులివెందుల మున్సిపాలిటీలో పరిధిలోని నివాస ప్రాంతాలలో పెండింగ్లో ఉన్న సిసి రోడ్లు డ్రైనేజీని పూర్తి చేయకుండా ఒకరినొకరు ఇరు పార్టీలో విమర్శించుకోవడానికి సరిపోయిందని సిపిఎం పార్టీ జిల్లా కార్య దర్శి సభ్యులు, పులివెందల ఇంచార్జి నాయకులు మనోహర్, పులివెందుల సిపిఎం నాయకుడు గఫూర్ శుక్రవారం గఫూర్ డ్రైవింగ్ స్కూల్‌లో ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ గత వైస్సార్సీపీ అధికారంలో ఉన్నప్పుడు పులివెందుల నియోజకవర్గం అభివృద్ధికి చేయడం జరిగినది. 2024 సంవత్సరం లో కూటమి అధికారం లోకి రావడం జరిగినది. అప్పటి నుండి నియోజకవర్గంలో మిగిలిన పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయకుండా కూటమి నాయకులు వైస్సార్సీపీ నాయకులపై విమర్శలు చేయడం దారుణం, మిగిలిన పనులను పూర్తి చేసి విమర్శలు చేస్తే బాగుంటుంది తప్ప ప్రజలను ఇబ్బందులు కు గురి చేస్తూ విమర్శలు చేసుకోవడం సమాజసం కాదని అన్నారు. పెండింగ్లో ఉన్న మెడికల్ కాలేజ్ ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కూటమి నాయకుల కృషి చేయాలి, పులివెందుల మున్సిపాలిటీలో పెండింగ్లో ఉన్న సిసి రోడ్లు డ్రైనేజీ సమస్యలను పూర్తి చేయాలి, జగనన్న గృహాలను పూర్తి చేసి ప్రజలకు అందించాలి పూర్తి చేస్తామని కూటమి నాయకులు పలుకుతున్నారు తప్ప నేటికీ ఎలాంటి ముందడుగు లేకపోవడం దారుణం అన్నారు. అధికారంలో ఎవరున్నా అభివృద్ధికి కృషి చేయాల్సినటువంటి అవసరం ఉన్నదని తెలిపారు. అభివృద్ధి చేయడం అత్యంత కీలకంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు అన్ని గమనిస్తూ ఉంటారని తెలిపారు. కనుక అభివృద్ధి పనులు కుంటూ పడకుండా వేగంగా అభివృద్ధి జరిపి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు. విమర్శలు, ప్రతి విమర్శలు కాకుండా అభివృద్ధికి, పెద్ద ఎత్తున కృషి చేయాల్సినటువంటి అవసరం పాలకుల పైన ఉన్నదని తెలిపారు.

### ప్రతి గ్రామాన్ని

# మెగా పారిశుధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి

**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం, నవంబర్ 21:** ప్రతి గ్రామాన్ని మెగా పారిశుధ్య గ్రామంగా తీర్చిదిద్దాలని ఎంపీడీవో రెడ్డయ్య పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లి మండలంలోని 16 పంచాయతీల్లో అనంతపురం గ్రామాన్ని మెగా పారిశు ధ్యం క్లియర్ గ్రామంగా ఎంపిక చేశారు. ఈ గ్రామంలో చెత్తాచెదారం తడి పొడి చెత్తలను గ్రీన్ అంబాసిడర్ ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలించారు. గంగమ్మ జాతర ప్రాంతమంతా పారిశుద్ధ పనులు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం గ్రామం తో పాటు 16 పంచాయతీలు పారిశుధ్యం పనులు చేపట్టాలన్నారు. ఎక్కడే కానీ తడి పొడి చెత్తలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా డంపింగ్ యార్డ్లకు చేర్చాలన్నారు. అంబాసిడర్లు కచ్చితంగా తడి పొడి చెత్తను డంపింగ్ యార్డ్ కు చేర్చే బాధ్యత షెడ్డు మిత్రాలదే నని ఆయన అన్నారు. ప్రతి వారము ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకొని పంచాయతీ అధికారులు అంబాసిడర్లు ఆ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. దీనికి ఆ గ్రామ పంచాయితీ సర్పంచ్ అంబాసిడర్లు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి ఉషారాణి పంచాయతీ సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి, వెంకటయ్య, సిరి, బాబు, నరసింహుడు, నాగమణి, నాగేశ్వరి, హిమాంబాషా, భాస్కర్, రజనీష్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## కడప కలెక్టరేట్‌లో జిల్లా విశ్వవిద్యాలయాలపై సమీక్షా సమావేశం

**- హాజరైన పియుసి ఛైర్మన్ కూన రవికుమార్**

**- శాసనమండలి సభ్యులు రాంగోపాల్ రెడ్డి**



**కడప - సూర్య వాస్తవం, నవంబర్ 21:** కడప జిల్లా కలెక్టరేట్‌లో యోగి వేమన యూనివర్సిటీ, ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీ, డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ తో పాటు జిల్లాలోని ఇతర విశ్వవిద్యాలయాల పనితీరుపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ పియుసి ఆధ్వర్యంలో విస్తృతంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పియుసి ఛైర్మన్ కూన రవికుమార్ అధ్యక్షత వహించగా, శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సహా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో విశ్వవిద్యాలయాల అకడమిక్, పరిపాలనా, ఆర్థిక వ్యవస్థలపై సమగ్ర నివేదికలను అధికారులు కమిటీ ముందు ప్రవేశపెట్టారు. శాసనమండలి సభ్యులు భూమి రెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ప్రవేశాలు, విద్యార్హతల ప్రమాణాలు, బోధనా సిబ్బంది నియామకాల్లో పారదర్శకత, యూనివర్సిటీలలో జరుగుతున్న సాంకేతిక అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, నిధుల వినియోగం, నిర్వహణ వ్యయాలు, పరిశోధన కార్యక్రమాల పురోగతి వంటి అంశాల పై వివరణ కోరారు. యోగి వేమన యూనివర్సిటీలో జరిగిన అక్రమ పద్ధతుల ఉద్యోగ నియామకాలపై కమిటీ సభ్యులు తీవ్రంగా స్పందించారు. నియామకాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. జిల్లాలో ఉన్న విశ్వవిద్యాలయాలు రాష్ట్ర విద్యా అభివృద్ధికి కేంద్రమని పేర్కొన్న కమిటీ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన అన్ని చర్యలను వెంటనే అమలు చేయాలని సూచించింది. భవిష్యత్తులో కూడా విశ్వవిద్యాలయాల పనితీరుపై పర్యవేక్షణ కొనసాగుతుందని పియుసి సభ్యులు స్పష్టం చేశారు.




## ఉర్దూ విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ



**గోరంట్ల - సూర్య వాస్తవం, నవంబర్ 21:** పట్టణం లోని జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మైనారిటి సెంటర్ ఫర్ ఎడుకేషనల్ డెవలప్మెంట్', సి ఈ డి ఎం ఏ పి ఆధ్వర్యంలో పంపిణి కార్య క్రమం నిర్వహించారు, 10 వతరగతి ఉర్దూ మీడియం స్టనిమెటిరియల్ ను పెనుకొండ ఉపవిద్యాశాఖ అధికారి జాన్ రెడ్డప్ప చేతుల మీదుగా విద్యార్థులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. సంబంధిత స్టేడీమెటీరియల్ బహుళ ప్రయోజన కరంగా ఉంటుందన్నారూ, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానో ప్రాద్యాయురాలు పద్మావతి, కార్యక్రమ నిర్వహకులు ఫైరోజ్ అహ్మద్, ఉపాధ్యాయులు. ప్రతిఖా భారతి, మసివుల్లా, మహబూబ్ బాషా, ఆరిఫ్ అలి, రుబీనా యాకూబ్, అల్లా బికష్, పిడి రవీంద్రనాయక్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రముఖ పాత్రికేయుడు 'వార్త' సీనా రెడ్డి కన్నుమూత



**సూళ్లూరుపేట - సూర్య వాస్తవం, నవంబర్ 21:** సూళ్లూరుపేట ప్రాంతంలో జర్నలిజానికి అంకితభావంతో సేవలందించిన ప్రముఖ పాత్రికేయుడు పర్వత రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జర్నలిస్టుల మధ్య 'వార్త సీనా రెడ్డి'గా ప్రసిద్ధిగాంచిన సీనా రెడ్డి ఇకలేరు. ఆయన వార్త లోస్థానిక పాత్రికేయ వర్గాలను మించీ సర్వత్రా విషాదాన్ని మిగిల్చింది. గోపాలరెడ్డి పాలెం - తోపుకండ్రిగ గ్రామంలో జన్మించిన సీనా రెడ్డి నాలుగు దశాబ్దాలపాటు పాత్రికేయ రంగంలో విశిష్ట సేవలు అందించారు. వార్తలు, కథనాలు, సినీ విశ్లేషణలుఏ అంశమైనా ఆయనకంటూ ప్రత్యేకమైన శైలి ఉండేది. విభిన్న కోణంలో వార్తా కథనాలు రాయడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. జర్నలిజమే ఆయనకు జీవనం, ఆయన శ్వాసన్కె పాత్రికేయం అనేది సహెూద్యోగుల మాట. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సీనా రెడ్డి శుక్రవారం స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. ఆయన అంత్యక్రియలు శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు వారి నివాసం నుండి చేపట్టనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం కలగాలని సూళ్లూరుపేట - తడ ప్రాంత ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు సానుభూతి తెలిపారు.

# బీటెక్ రవి రెచ్చగొట్టే రాజకీయాలు మానుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టు

**- బీటెక్ రవి వ్యాఖ్యలపై వైసీపీ నాయకుల మండిపాటు**



**పులివెందుల - సూర్య వాస్తవం, నవంబర్ 21:** బీటెక్ రవి వైకాపా శ్రేణులను రెచ్చగొట్టే మానుకొని పులివెందుల అభివృద్ధిపై దృష్టి సారిస్తే బాగుంటుందని వైకాపా నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం పులివెందులలోని జగన్ క్యాంపు కార్యాలయం నందు మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చిన్నప్ప వేముల మండల వైకాపా నాయకులు సాంబశివారెడ్డి, భయపరెడ్డి, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్లపల్లి కిషోర్, నూర్ భాషా సంఘ అధ్యక్షులు ఓ రసూల్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి నటువంటి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పులివెందుల వాళ్ళను పిల్లులతో పోల్చే ఆదినారాయణ రెడ్డిని బీటెక్ రవి దైవంతో పోల్చుకుంటే సేవాగుణం ఉన్న భారతమ్మను మదర్ థెరిస్సా అంటే నీకు ఉలుకు ఎందుకు ఆదినారాయణ రెడ్డిని విమర్శించితే సొంత కుటుంబం నుంచి ప్రతి స్పందన ఉండదు కానీ బిటెక్ రవికి మాత్రం స్పందించకుంటే నిద్ర పట్టదు. ఇంతకు బీటెక్ రవి తెలుగుదేశంలో ఉన్నాడా లేక బీజేపీలో ఉన్నాడో ప్రజలకు తెలపాలని, ఆదినారాయణ రెడ్డి పై అంత ప్రేమ ఉంటే నువ్వు కూడా జమ్మలమడుగు వెళ్లి మీ అన్న తో కలిసి దందాలు చేసుకో 4 పార్టీలు మారి 4 సార్లు గెలిచిన ఆదినారాయణ రెడ్డి కంటే ప్రజా సమస్యల పై పోరాటం చేస్తున్న జగనన్నకు తోడుగా చిత్తశుద్ధి తో ఉన్న సతీష్ రెడ్డి ని విమర్శించడం హాస్యాస్పదం, వివేకానంద రెడ్డి కేసు గురించి మాట్లాడకపోతే నీకు రాజకీయ భవిష్యత్ ఉండదు అన్నట్లు ప్రతీ ప్రెస్ మీట్ లో నీకు టాపిక్ ఉండాల్సిందే చంద్రబాబు కేసులు వాదించే సిద్ధార్థ లుథ్రా నే సునీత తరుపున వాదించడం వెనుక తెలుగుదేశం పార్టీ కి వివేకానంద కేసుకు మధ్య ఉన్న సంబంధం ఏంటో ప్రజలకు అర్థం కావడం లేదని, పోలీసుల అండ దండలతో నోటికి వచ్చినట్లు మాట్లాడటం రెచ్చగొట్టి గొడవలు సృష్టించడం గొప్ప విషయం కాదని,ప్రజా సమస్యలపై చంద్రబాబు ను ప్రశ్నించి నిధులు తెచ్చే ప్రయత్నం చేస్తే బాగుంటుందని, జెడ్పి ఎన్నికల ముందు నువ్వు మీ శ్రేణులను రెచ్చగొట్టి వైసిపి నాయకుల పైన చేయించిన దాడులు, అక్రమ కేసులు గురించి మర్చిపోయి నువ్వు తాడిపత్రి వివాదం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉన్నదని. పులివెందుల ఉప ఎన్నికల్లో నువ్వు చంద్రబాబు కలిసి రెచ్చగొట్టే వ్యాక్యలు చేయడం తోనే గ్రామాల్లో ప్రజలు రాళ్ళూ రువ్వడం జరిగింది, ఆ సమయం లో జగన్ మోహన్ రెడ్డి కాదు, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. రాబోయే స్థానిక సంస్థల్లో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించే దమ్ము ధైర్యం ఉందా, గత జెడ్పీఎన్నికల్లో మా ఎంపి అవినాష్ రెడ్డి ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలకు వచ్చే దమ్ము ఉందా అని సవాలు విసిరితే అసలు ప్రజాస్వామ్యం కాదు ప్రజలే లేకుండా ఓటింగ్ జరిపిన నీకు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదినారాయణ రెడ్డి ఇంటికి వెళ్లాలంటే నన్ను దాటుకుని వెళ్ళాలి

**- వివేక హత్య కేసులో ఆదినారాయణ రెడ్డిపై ఆరోపణలతో తీవ్ర నష్టం**

**- వైకాపా నాయకుల విమర్శలపై బీటెక్ రవి మండిపాటు**




**పులివెందుల - సూర్య వాస్తవం, నవంబర్ 21:** 2019 లో జరిగినటువంటి వివేక హత్య కేసులో ఆదినారాయణ రెడ్డిని నిందితుడిగా వైయస్ కుటుంబీకులు పేర్కొనడం కారణంగా ఆ ఎన్నికల్లో ఆదినారాయణ రెడ్డి ఇమేజ్ని డామేజ్ చేయడం జరిగిందని దాని కారణంగానే వైయస్ కుటుంబం పై చేయడం జరుగుతుందని పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. శుక్రవారం పులివెందులలోని టిడిపి కార్యాలయంలో హాట్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తూగుట్ల మధు ఇతర నాయకులతో కలిసి ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదినారాయణ రెడ్డి అన్న ఇంటికి పోవాలంటే ముందు నన్ను దాటుకొని వెళ్లాలని, ఆదినారాయణ రెడ్డి పై వ్యాఖ్యలు చేస్తున్న సతీష్ రెడ్డి 5 సార్లు పోటీ చేస్తే 5 సార్లు ఓడిపోయారని, ఆదినారాయణ రెడ్డి 4 సార్లు పోటీ చేస్తే 4 సార్లు విజయం సాధించారని, ఆదినారాయణ రెడ్డి ని విమర్శించే స్థాయి మీకు లేదు జగన్ రాష్ట్ర స్థాయి నాయకుడు సీఎంగా పని చేశాడు అటువంటి వ్యక్తి మీద ఈ రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే అయిన ఏ లీడర్ అయిన మాట్లాడుతారు ఇక్కడ స్థానిక వైసీపీ నాయకులు జగన్ ని గల్లీ లీడర్ గా చూస్తున్నారు అందుకే జగన్ ని విమర్శించే స్థాయి ఆదినారాయణ రెడ్డికి లేదని మాట్లాడుతున్నారని, చేయని నేరంపై మా మీద నిందలు వేసినప్పుడు ఆ బాధ మీకు కనిపించలేదా అని, వైయస్ జగన్ రెడ్డి హయాంలో ప్రజాస్వామ్యం వెల్లి విరిసిందన్న సతీష్ రెడ్డి వ్యాఖ్యలు ఏమాత్రం నిజమో ఆయనకే తెలియాలని, 2009, 2011 ఉప ఎన్నికలు మరియు జగన్ హయాంలో మున్సిపల్ ఎన్నికలు మరియు స్థానిక ఎన్నికలు అన్నింటిని ప్రజాస్వామ్య విరుద్ధంగా ఏకపక్షం చేసుకోవడం ఏ మేరకు ప్రజాస్వామ్య పరిరక్షణ సతీష్ రెడ్డి తెలపాలని, పులివెందుల మున్సిపల్ ఎన్నికలలో క్యాడర్ తో విజయం సాధించే సత్తా మాకు కలదని కావున అడ్రస్ లేని వ్యక్తులు తమ పరిధిలో ఉండి పనిచేస్తే మేం కూడా ప్రజాస్వామ్య పరిరక్షణకు ముందుంటామని అలా కాకుండా మీ మాటలతో మా కార్యకర్తలు ఉద్రేక పడితే పరిణామాలు వేరే విధంగా ఉంటాయని హెచ్చరించారు.

# గండి క్షేత్రం ఉండి లెక్కింపు



**చక్రాయపేట - సూర్య వాస్తవం, నవంబర్ 21:** చక్రాయ పేట మండలం శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం గండి క్షేత్రం ఎందు శుక్రవారం 8:30 గంటలకు లెక్కించడం అయినది ఆలయంలో ఉన్న ఏడు శాశ్వత హుండీలను తెరిచి లెక్కించగా అందులో నగదు మొత్తము 25,07,015.00లు, అన్న ప్రసాద వితరణ హుండీ ద్వారా 66,247.00 లు నగదుగా, మిక్స్డ్ బంగారు వస్తువులు.007.00 గ్రాములు మిక్స్డ్ వెండి వస్తువులు.800.00 ఈ మొత్తము 84 రోజులకు గాను వచ్చినది. హుండీల పర్యవేక్షణ అధికారి కడప దేవాదాయ శాఖ సూపర్డెంట్ జి రవణమ్మ హాజరవుగా హుండీల లెక్కింపు బందోబస్తు నిమిత్తం ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ పోలీస్ స్టేషన్ నుండి ఏ ఎస్ ఐ ఎన్ నాగరాజు, కేచంద్రశేఖర్ రెడ్డి వారి సిబ్బంది అలాగే స్వామి వివేకానంద సేవా సమితి పాశం పల్లె గ్రామం వియన్ పల్లె మండలం పాల్గొన్నారు. అంతేకాకుండా ఆలయ సిబ్బంది దేవస్థానం మాజీ ఛైర్మన్ కల్లూరు వెంకటస్వామి ఆలయ తాత్కాలిక ప్రధాన ఉప ప్రధాన అర్చకులు ఈ కేసరి వి రాజు స్వాములు, ఏపీజీబీ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు అని ఆలయ సహాయక కమిషనర్, కార్య నిర్వహణ అధికారి తెలియజేశారు.

## భారతీయ జనతా పార్టీని

# విమర్శించే స్థాయి వైసీపీకి లేదు

**- ప్రపంచంలో మోడీకి ఉన్న ఆదరణ ఏ దేశాదినేతకు లేదు**

**- రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి**



**పులివెందుల – సూర్య వాస్తవం, నవంబర్ 21:** భారతీయ జనతా పార్టీ ఆ పార్టీని విమర్శించే స్థాయి వైసీపీలో ఉన్న ఏ స్థాయి నాయకుడికి లేదని, ఎంపీ అవినాష్ రెడ్డి పేరుకు సౌమ్యుడు అని అతని ఆలోచనలు అత్యంత క్రూరం అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి విమర్శించారు. ఆయన బిజెపి నాయకులతో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి ఎక్కువ మంది కార్యకర్తలు ఉన్నటువంటి పార్టీ భారతీయ జనతా పార్టీ ఆ పార్టీని విమర్శించే స్థాయి వైసీపీలో ఉన్న ఏ స్థాయి నాయకుడికి లేదని, ప్రపంచంలో మోడీ కి ఉన్న ఆదరణ ఏ దేశాదినేతకు లేదనేది మీ నాయకులు కూడా నమ్మినటువంటి సత్యం అన్నారు .అలాగే ఈవీఎంల టాంపరింగ్ గురించి మీరు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. అలా ఈవీఎంల టెంపరింగ్ చేసే అవకాశం ఉన్నట్లే అయితే మీరు కూడా అదే ట్యాంపరింగ్ పద్ధతిలోనే గత ఎన్నికలలో 151 సీట్లు సంపాదించారా బుద్ధి ఉండి మాట్లాడాలా అని తెలిపారు. ట్యాంపరింగ్ గురించి మాట్లాడడం అనేది దానిలో ఉన్న శాస్త్రీయత గురించి మాట్లాడే అర్హత మీకు లేదన్నారు. బిజెపికి ఉన్న ప్రజాధరణ దేశంలో ఒక ప్రాంతానికి పరిమితం కాలేదు దేశమంతా భారతీయ జనతా పార్టీ పరిపాలన యొక్క అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందాయి కాబట్టి ఈరోజు భారతదేశానికి ప్రపంచంలోనే అత్యంత గుర్తింపు లభించిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని గురించి మాట్లాడే అర్హత వైసిపి నాయకులకు లేదు అసలు జిల్లాలో ఉన్న ఎంపీటీసీ జడ్పిటిసి కార్పొరేటర్ ల ను అందర్నీ కూడా మీరు ఏకగ్రీవం చేసుకున్నారని, దీన్ని ప్రజాస్వామ్యం అంటారా? ఇదే ప్రజాస్వామ్యం ఆరోజు మీరు చూపించారా? వేల్పుల రామలింగారెడ్డి ముందు పెట్టి టిఫిన్ బ్రైరెటిస్ గనిలో మీరు చేసిన అక్రమాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని తెలిపారు. జమ్మలమడుగు ఆదినారాయణ రెడ్డి ని ఇంటికి పోయే అంత ధైర్యం మీకుందా? మొన్నటి జెడ్పిటిసి ఎన్నికలలో కూడా పులివెందులకు వచ్చి ఇక్కడి భవిష్యత్తు అవసరాలకు సంబంధించినటువంటి పనులకు భరోసా ఇచ్చి ముందుకు సాగినప్పుడు ఆయన ఎదిరించే దమ్ము ధైర్యం లేక తోక ముడిచారన్నారు. గతంలో ఎన్నికలలో మీరు ప్రజలను బెదిరించి కనీసం నామినేషన్ వేసే పరిస్థితి లేకుండా చేశారన్నారు. పులివెందుల రాజకీయాలకు కూడా సరిపోని వ్యక్తి గా భావించే వ్యక్తి పులివెందులలో ఉన్న పాడా నిధులను దుర్వినియోగం చేసినప్పుడు ప్రజాస్వామ్యం గురించి తెలిసి రాలేదా.. ఆర్టీసీ బస్టాండ్ నిర్వహణ ఇక్కడ ఉన్నటువంటి వివిధ అభివృద్ధి పనుల పేరుతో మీరు దోచుకున్నటువంటి తీరును ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. పులివెందుల ప్రజలు పిల్లులు కాదు వైయస్ ఫ్యామిలీ ఉన్నవారు పిల్లలు అని మాత్రమే సంబోధించిన ఆదినారాయణ రెడ్డి గారి పట్ల మీరు కారు కూతలు మాట్లాడవద్దని తెలిపారు ఇప్పటికే ప్రజలు మిమ్మల్ని తిరస్కరించి ప్రతిపక్ష హెూదా లేని పరిస్థితిలో కూర్చోబెట్టిన తరుణంలో మీరు ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడడం అభివృద్ధి గురించి మాట్లాడటం విచారకరమని తెలిపారు. గతంలో ఆదినారాయణ రెడ్డి కుటుంబం యొక్క త్వరలోనే మీ వైఎస్ కుటుంబానికి జమ్మలమడుగు నియోజకవర్గంలో స్థానం దొరికింది కాబట్టి ఆదినారాయణ రెడ్డి ని విమర్శించే స్థాయిలేని మీరు అభివృద్ధి గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సాంస్కృతిక శాఖ కన్వీనర్ భాను ప్రకాష్, అసెంబ్లీ కన్వీనర్ తేరా మహేశ్వరరెడ్డి, మండలాధ్యక్షుడు, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు రాజశేఖర్, ఉపేంద్ర, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, నవీన్ పాల్గొన్నారు.

## అక్రమాలకు పాల్పడుతున్న

# బిసి హాస్టల్ వార్డెన్ మనోహర్ రెడ్డి పైన చర్యలు తీసుకోవాలి

**- అక్రమాలకు పాల్పడుతున్న బిసి హాస్టల్ వార్డెన్ మనోహర్ రెడ్డి పైన చర్యలు తీసుకోవాలి**

**- పని చేసిన ప్రతిచోటా విద్యార్థులను పస్తులుపెట్టి డబ్బులు దండుకున్న మనోహర్ రెడ్డి**

**- అవినీతి, అక్రమ సొమ్ము 3 కోట్లతో రాయచోటిలో ఇల్లు కడుతున్న మనోహర్ రెడ్డి - ఆయన ఆస్తులపై సమగ్ర విచారణ జరిపించాలి**

**- మనోహర్ రెడ్డి అవినీతి పై బిసి వెల్ఫేర్ మంత్రి సబితా ని, డైరెక్టర్ మల్లిఖార్జున ని అన్నమయ్య జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తాం**





**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, నవంబర్ 21:** వార్డెన్ మనోహర్ రెడ్డిని సస్పెండ్ చేసి, అవినీతి పై విచారణ చేయాలి ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాయచోటిలోని డిబిసిడబ్ల్యూఓ కార్యాలయం వద్ద ఆందోళనలు అనంతరం సూపర్డెంట్ ధీరజ్ కు వినతిపత్రం జరిగింది విద్యార్థులను పస్తులు పెట్టు కోట్ల రూపాయలు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న రాయచోటి లోని బిసి హాస్టల్ వార్డెన్ మనోహర్ రెడ్డి ని సస్పెండ్ చేసి ఆయన ఆస్తుల పైన విచారణ చేయాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి ఏం ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం రాయచోటిలోని డిబిసిడబ్ల్యూఓ కార్యాలయం వద్ద ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాయచోటి బిసి బాలుర హాస్టల్‌కు వార్డెన్‌గా వున్న మనోహర్ రెడ్డి హాస్టల్ కు వెళ్లకుండా ప్రతి రోజూ బయట ఆర్థిక లావాదేవీలు, వార్డెన్‌ల పంచాయతీ లు చేసుకుంటూ బయటే ఉంటాడు. అక్కడి విద్యార్థులకు సరైన భోజనం పెట్టరు, హాస్టల్ పాడుబడ్డ బంగ్లాలో నిర్వహిస్తు, కిటికీలు, బాత్రూంలు, డోర్ లు కూడా లేకుండా అధ్వావన్నంగా హాస్టల్ నిర్వహిస్తున్నాడని వారన్నారు. మనోహర్ రెడ్డి పనిచేసిన ఉమ్మడి కడప జిల్లాని బద్వేల్, కొండాపురలో హాస్టల్స్‌లో అనేకమైన అవినీతి, అక్రమాలకు పాలపడ్డాడు, అప్పుడున్న అధికారులను మేనేజ్ చేసుకుంటూ ఇస్తారాజ్యాంగా వ్యవహరించ డన్నారు. వార్డెన్స్ అసోసియేషన్ పేరు చెప్పుకొంటూ వార్డెన్ ల ట్రాన్స్ఫర్స్, ఇతర సెటిల్మెంట్స్ చేస్తూ బయటే తిరుగుతుంటదాన్నారు. ఆఖరికి తన అనుకూల పైఅధికారులకు మనోహర్ రెడ్డే వార్డెన్స్ అందరి దగ్గర మాముళ్ల వసూలు చేసి పై అధికారులకు కొంత ఇచ్చి మిగతాది తన జేబులో వేసుకుంటాడున్నారు.. ఇలా ఆయన వార్డెన్‌గా చేరినప్పటి నుండి ఇప్పటి వరకు చేసిన అవినీతి సొమ్ముతో కోట్ల రూపాయలు వెనుకేసాడని అందులో భాగంగా 3కోట్ల రూ. లతో రాయచోటిలో ఇల్లు కడుతున్నాడున్నారు. ఇంకా అనేకమైన ఆస్తులు సంపాధించాడని వాటన్నింటిని ఆధారాలతో సహా బయట పెడతామన్నారు. మనోహరెడ్డి ని సస్పెండ్ చేసి, అయన ఆస్తుల పైన ప్రభుత్వం వెంటనే విచారణ చేయాలని అన్నారు. దీని కోసం రాష్ట్ర బిసి వెల్ఫేర్ మంత్రి సభిత బిసి వెల్ఫేర్ డైరెక్టర్ మల్లిఖార్జున ని,జిల్లా కలెక్టర్ ని కలిసి ఆయన అవినీతి, అక్రమాల చిట్టా వారి దగ్గర పెడుతున్నామని ఓబులేసు యాదవ్ అన్నారు.

## మాతృత్వం ఒక వరం

## దత్తత అందుకు మరోమార్గం




**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, నవంబర్ 21:** బాలబాలికల సంరక్షణలో భాగంగా అన్నమయ్య జిల్లా శిశుగృహ ప్రత్యేక దత్తత విభాగం వారు వీరబల్లిలో గల జడ్పీ హై స్కూల్ జిల్లా అంతర్జాతీయ దత్తత మాసోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహనలో కార్యక్రమంలో భాగంగా, దత్తత పక్రియ, దత్తత కొరకు పిల్లలు లేని తల్లిదండ్రులకు కావాల్సిన పత్రములు, అనాదపిల్లలు, వదిలివేయబడిన పిల్లలు, అప్పగించబడిన పిల్లలకి మరియ రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లలు, పిల్లలులేని తల్లిదండ్రులకు ప్రేమను పంచె కుంటుంబాన్ని ఏర్పాటు చేయడమే ముఖ్య ఉద్దేశం అని, 0–18 సం॥ గల పిల్లలని ఎవరైనా అనాధికార దత్తత తీసుకున్నట్లయితే వారి గురించి సమాచారం 1098 చైల్డ్ హెల్డిన్ నెంబర్ కి సమాచారం ఇవ్వవచ్చు. వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి ఇందులో భాగంగా చైల్డ్ మ్యారేజ్, పోక్స్ యాక్ట్, గుడ్ టచ్–బ్యాడ్ టచ్, స్పాన్సర్ షిప్ గురించి వివరించటం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ బాలల పరిరక్షణ విభాగం నుండి ప్రొటెక్షన్ ఆఫీసర్ రామ లక్ష్మి, శిశు గృహ నుండి సోషల్ వర్కర్ గాయత్రి, వీరబల్లి జడ్పీ హై స్కూల్ ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, వారి స్కూల్ సిబ్బంది, మట్లి ఎంపీపీ స్కూల్ టీచర్, వీరబల్లి మండలం అంగన్వాడీ కార్యకర్తలు, హై స్కూల్ పిల్లలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండా...లేక పార్కింగ్ స్థలమా సార్ !

**- బస్టాండ్‌లో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు**



**రాయచోటి – సూర్య వాస్తవం, నవంబర్ 21:** రాయచోటి నియోజకవర్గ పరిధి లోని మండల కేంద్రం గాలివీడు బస్టాండ్ పరిస్థితి రోజురోజుకూ దారుణంగా, అధ్వానంగా మారుతున్నదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి బస్టాండ్ చేరుకుని రాయచోటి, కదిరి, కడప, మదనపల్లి, ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికు లు ఇక్కడ బస్సు కోసం వేచి ఉంటారు.బస్సులు నిలుపుట కు కేటాయించిన ఆవరణలో ద్విచక్ర వాహనాలు ఇష్టాను సారంగా పార్కింగ్ చేయడంతో బస్టాండ్ అసలు రూపమే మారిపోయిందని వారు మండిపడుతున్నారు. బస్సు ఎక్కడానికి లోపలికి వెళ్లాలంటే మొదట బైకుల అడ్డు తొక్కాల్సి వస్తోందని, బైక్ రైడర్లు బస్టాండ్‌ను పూర్తిగా పార్కింగ్ స్థలంగా మార్చేశారని ప్రయాణికులు వాపోతున్నారు. ఇక బస్సులు ఆపే స్థలం లేక ఇరుకులో పడుతున్నామని డ్రైవర్లు చెబుతున్నారు. బైకులు నిలిపిన కారణంగా బస్సులను ప్లాట్‌ఫారమ్‌కు చేరువ చేయడమే కష్టంగా మారిందని, దీంతో ప్రయాణికులకు ఎక్కడం, దిగడం సమస్యగా మారుతోందని డ్రైవర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిని అధికారులు గమనించి వెంటనే చర్యలు తీసుకోవాలంటూ ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. బస్టాండ్‌లో క్రమపద్ధతి పాటించేలా ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేసి, అక్రమ పార్కింగ్‌పై కఠిన చర్యలు తీసుకుంటేనే సమస్య పరిష్కారమవుతుందని వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## డ్రైవింగ్ శిక్షణ కేంద్రాల

## ఏర్పాటు కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**- ఈ నెల 26 వరకు దరఖాస్తుల ఆహ్వానం**

**- జిల్లా రవాణా శాఖ అధికారి ప్రసాద్**

**రాయచోటి – సూర్య వాస్తవం, నవంబర్ 21:** రాష్ట్ర లేదా కేంద్ర చట్టం కింద నమోదు చేయబడిన ఏదైనా చట్టపరమైన సంస్థ లేదా కోపరేటివ్ సొసైటీ లేదా ఏదైనా ట్రస్టు లేదా వాహన తయారీదారులు లేదా ఎన్జీవోల నుంచి డ్రైవింగ్ శిక్షణ కేంద్రాల ఏర్పాటు కోసం దరఖాస్తులనుఆహ్వానిస్తున్నట్లుగా జిల్లా రవాణా శాఖ అధికారి ప్రసాద్ ఆన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లా డుతూఈ దరఖాస్తులను జిల్లా రవాణా శాఖ కార్యాలయం రాయచోటిలో ఈ నెల 26 వ తేదీ లోపల సమర్పించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా డ్రైవింగ్ శిక్షణ కోసం వీలైనాన్ని ఎక్కువ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు అవసరమున్న నేపథ్యంలో డ్రైవింగ్ శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు రవాణా శాఖ అనుమతులు ఇస్తుందన్నారు. మీ శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ కింద ఆర్థిక సాయం కూడా ఇస్తుందని, దీనిని ఏర్పాటు చేయబోయే వారు వినియోగించుకోవచ్చున్నారు. జిల్లాలో డ్రైవింగ్ శిక్షణకు అవసరమయ్యే ప్రమాణాలతో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయవచ్చున్నారు. ప్రతి 10 లక్షల జనాభాకు ఒక డ్రైవింగ్ శిక్షణ కేంద్రం మంజూరు చేయబడుతుందని, జనాభా 10–20 లక్షలు ఉంటే మరో శిక్షణ కేంద్రం మంజూరు చేయబడుతుందన్నారు. అన్నమయ్య జిల్లాలో మొత్తం 2 డిటిసిలు మంజూరు చేయబడతాయన్నారు. ఈ దరఖాస్తులను జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ కు ప్రతిపాదనను పంపుతారని ఆ శాఖ అనుమతులు మంజూరు చేస్తుందన్నారు. ఎంపిక చేయబడిన ఏజెన్సీ తమ ప్రాజెక్ట్ ఖర్చులో 85% మేరకు సహాయం పొందుతుందని ప్రతి డ్రైవింగ్ శిక్షణ కేంద్రానికి గరిష్టంగా రూ. 2.50 కోట్ల వరకు పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. డ్రైవింగ్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి సుమారు 2 ఎకరాల సొంత భూమి లేదా లీజుకు తీసుకోబడిన భూమి అవసరమవుతుందన్నారు.

## జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టుల

# పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

**- వెలిగల్లు ప్రాజెక్టు, శ్రీనివాసపురం రిజర్వాయర్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, నవంబర్ 21:** జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని భారీ నీటిపారుదల, హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారులకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచించారు. వెలిగల్లు ప్రాజెక్టు, పెద్దమండెం మండలం, దిగుపల్లి గ్రామం వద్ద గల హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా ప్రధాన కాలువ మొదటి పంపింగ్ స్టేషన్, శ్రీనివాసపురం రిజర్వాయర్ పనులను పరిశీలించారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ వెలిగల్లు ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు విస్తీర్ణం, ప్రస్తుతం నీటిమట్టం నిల్వ, గేట్ల పరిస్థితి, ప్రాజెక్టు వద్ద కంట్రోల్ రూమ్ కుడి, ఎడమ కాలువలు ద్వారా నీటి విడుదల ద్వారా ఎన్ని ఎకరాలు ఆయకట్టు కు నీరు అందుతున్నదని, తదితర విషయాలను భారీ నీటి పారుదల శాఖ, హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారులకు అడిగి తెలుసు కున్నారు. వెలిగల్లు ప్రాజెక్టు కర్ణాటకలోని నంది హిల్స్ పాపాగ్ని నుండి నీరు రావడం జరుగుతున్నదని దీనికి సంబంధించిన రూట్ మ్యాప్ ద్వారా ఏ ఏ ప్రాంతానికి నీరు అందించడం జరుగుతున్నదో ఇరిగేషన్, హెచ్ ఎన్ ఎస్ ఎస్ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. వెలిగల్లు ప్రాజెక్టు నీటి సామర్థ్యం 4.64 టీ యం సి కాగా, ప్రస్తుతం నీటి నిల్వ 4.15 టీఎంసీలు ఉన్నదని, కుడి కాలువ ద్వారా 60 చెరువులకు నీరు అందించడం 23,400 ఎకరాలకు నీరు అందివ్వడం జరుగుతున్నదని, అలాగే ఎడమ కాలవ ద్వారా 9 చెరువులకు నీరు అందించి 600 ఎకరాలకు సాగునీరు అందడం జరుగుతున్నదని అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కుడి ఎడమ ప్రధాన కాలువలకు సంబంధించి పూర్తిస్థాయిలో పునరుద్ధరించడానికి అంచనాలను తయారు చేయాలని ఆదేశించారు. మైక్రో ఇరిగేషన్ ద్వారా ఆయకట్టు



దారులకు అందించేందుకు అవకాశాలను పరిశీలించాలని అధికారులకు తెలిపారు. హంద్రీనీవా సుజల స్రవంతి పథకం కింద పెద్దమండెం మండలం దిగువపల్లి గ్రామంలో శ్రీశైలం నుండి వచ్చే బ్యాక్ వాటర్ ను మొదట ప్రధాన పంపింగ్ స్టేషన్ 4900,/1.60 కి.మీ వద్ద పంపింగ్ స్టేషన్, పంపింగ్ ద్వారా అయినా వాటర్ డెలివరీ పాయింట్ పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. అనంతరం శ్రీనివాసపురం రిజర్వాయర్ సామర్థ్యం 1.02 టీఎంసీ లు కాగా, 28 వేల ఎకరాల ఆయకట్టుకు సాగు అందించడానికి వీలవుతుందని, 2 ప్రధాన కాలువల పనులు పూర్తయ్యాయని, ఈ ప్రాజెక్టు కింద భూమిని కోల్పోయిన రైతులకు పునరావాసం కల్పించడం జరిగిందని, కాలవల బ్రిడ్జిలు పనులు, లైనింగ్ పనులు తదితర చిన్న చిన్న పనులు పెండింగ్లో ఉన్నవని అధికారులు తెలిపారు. ఈ పనులకు సంబంధించి నివేదికలను తయారుచేసి ప్రభుత్వానికి పంపడం జరిగిందని ప్రభుత్వ అనుమతులు వచ్చిన వెంటనే టెండర్లకు పిలిచి పనులను ప్రారంభించాలని ఆగస్టు 2026 లోపల అన్ని పూర్తి చేసే విధంగా చూడాలని, జిల్లాలో భూగర్భ జలాల పరిమాణ స్థాయి పెంపుదలకు ప్రత్యేక దృష్టి సాధించాలని వాటి అనుగుణంగా జిల్లాలో తాగు, సాగు నీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు పనిచేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఎస్ ఈ వెంకటరామయ్య, ఇరిగేషన్ ఈఈ భరత్ కుమార్, హెచ్ఎం ఎస్ఎస్ అధికారి సి.రాజగోపాల్, డిఈలు, ఏఈలు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వేపల్లిలో రికార్డు స్థాయిలో

# ముఖ్యమంత్రి సహాయనిధి సాయం

**- కూటమి ప్రభుత్వం వచ్చాక 514 మందికి రూ.5.34 కోట్లు మంజూరు**

**- 92 మందికి రూ.74 లక్షల చెక్కుల పంపిణీ - సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి**




**నెల్లూరు - సూర్య వాస్తవం, నవంబర్ 21:** నెల్లూరులోని వేదాయపాళెం కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.సీఎంఆర్ఎఫ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలను ఉదారంగా ఆదుకుంటున్నారు.ఈ ఒక్క రోజే 92 మందికి రూ.74 లక్షల విలువైన చెక్కులు అందజేశాం.ఇప్పటివరకు సర్వేపల్లి నియోజకవర్గంలో 514 మందికి రూ.5.34 కోట్లు అందించాం.పేదలతో పాటు రైతుల విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఏటా రూ.20 వేలు అందిస్తున్నాం. గత ప్రభుత్వం రూ.13,500 మాత్రమే ఇచ్చింది. మత్స్యకారులకు వేట విరామ భృతిని గతంలో రూ.10 వేలు ఇస్తుంటే రూ.20 వేలకు పెంచాం.ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు చొప్పున అందించాం. ఆడపడుచులు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందుకుంటున్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా రూ.4 వేలు, రూ.6 వేలు, రూ.15 వేలు పింఛన్ అందిస్తున్నాం.ఏడాదికి రూ.33 వేల కోట్లు పింఛన్ పథకానికి కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తోంది.పేదలను ఆర్థికంగా స్థిరపరచడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. పారిశ్రామికాభివృద్ధి, యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం కోసం ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. వైసీపీ ప్రభుత్వ హయాంలో నేరాలు, ఘోరాలు తప్ప ప్రజలకు జరిగిన ప్రయోజనం శూన్యం.మొన్న డేగపూడి రాజుపాళెం వద్ద కల్వర్టు కూలిపోతే అధికారులను అప్పటికప్పుడు అప్రమత్తం చేసి యుద్ధప్రాతిపదికన తాత్కాలిక మరమ్మతులు చేయించాం. ఆర్ అండ్ బి అధికారులతో పాటు

స్థానిక టీడీపీ నేతలు తెల్లవార్లూ మేలుకుని రోడ్డుపై రాకపోకలను పునరుద్ధరించారు నా ఫ్రెండ్ కాకాణి నిన్న ఆ కల్వర్టు వద్దకు వెళ్లి నోటికొచ్చినట్టు మాట్లాడి వచ్చారు. కండలేరు సిస్టమ్ కింద మనుబోలు మండలానికి 1.5 టీఎంసీలుగా ఉన్న నీటి కేటాయింపులను 2017లో రూ.2.5 టీఎంసీలకు పెంచాం. టీఎంసీ అంటే అర్థం తెలియని వ్యక్తి, ఒక టీఎంసీకి ఎన్ని ఎకరాల పంట పండుతుందో అవగాహన లేని వ్యక్తి, సేద్యం అంటే తెలియని వ్యక్తి మా గురించి మాట్లాడటం హాస్యాస్పదం.2023లో మనుబోలులో మొదటి పంట క్రాఫ్ హాలిడే ప్రకటించిన పెద్దమనుషులు వీళ్లు. అప్పట్లో మేం వెంటనే స్పందించి రైతులతో అధికారులను నిలదీయిస్తే నీటిని విడుదల చేశారు.కండలేరు సిస్టమ్ కింద నీటిని వాడుకోవడం మనుబోలు మండల దిగువ గ్రామాల రైతుల హక్కు.డేగపూడి బండేపల్లి కాలువకు నిధులు తెచ్చి పనులు ప్రారంభిస్తే వైసీపీ అధికారంలోకి రాగానే అడ్డుకున్నారు. పొదలకూరు మండలంలో సోమశిల దక్షిణ కాలువ పనులను అర్ధంతరంగా ఆపేశారు. తిరుమలమ్మపాళెం హైలెవల్ బ్రిడ్జిని పనులు ప్రారంభించే సమయంలో అడ్డుతగిలారు. సర్వేపల్లి రిజర్వాయర్ ఆధునికీకరణ పనులకు గత టీడీపీ ప్రభుత్వ హయాంలో మేం నిధులు మంజూరు చేయించాం. వైసీపీ పాలనలో తూతూమంత్రంగా పనులు చేసి ఉన్న కట్టను మరింత బలహీనం చేసిపెట్టారు. సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాణి చెప్పుకునేందుకు చేసిన పని ఒక్కటుందా. ఐదేళ్లు అధికారాన్ని వెలగబెట్టిన ఆయన సర్వేపల్లి నియోజకవర్గానికి సీఎస్ఆర్ నిధులు ఎంత సాధించాడో చెప్పగలరా. సిగ్గుశరం లేకుండా నీచాతినీచంగా మాట్లాడమే పనిగా పెట్టుకున్నాడు. అడ్డంగా తినేసి వళ్లు బలిసి వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా కొంచెం సంస్కారం అలవాటు చేసుకోవాలని హితవు పలుకుతున్నాం.

## పీఎం స్వానిధి రుణాల మంజూరు వేగవంతం చేయాలి

**- కమిషనర్ షేక్ ఫజులుల్లా**



**నాయుడుపేట - సూర్య వాస్తవం, నవంబర్ 21:** పీఎం స్వానిధి సంకల్ప్ అభియాన్ కింద వీధి వ్యాపారులకు మంజూరు చేయాల్సిన రుణాలను సకాలంలో విడుదల చేయాలని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, లబ్ధిదారుల నుంచి వచ్చిన ప్రతీ దరఖాస్తును వేగంగా పరిశీలించి రుణాల మంజూరులో ఆలస్యం లేకుండా చూడాలని సూచించారు. పీఎం స్వానిధి 2.0 కింద మొదటి, రెండో, మూడో విడతల రుణాల శాంక్షన్, గ్రౌండింగ్ పై బ్యాంకు వారీగా వివరాలు పరిశీలించిన కమిషనర్, ఈ నెలాఖర్లోగా రుణాల మంజూరును పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అలాగే మెప్మా సిబ్బంది 100 శాతం దరఖాస్తులను బ్యాంకులకు పంపిణీ చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా నాయుడుపేట మునిసిపల్ పరిధిలోని 371 మంది వీధి వ్యాపారులకు మొత్తం రూ. 64,33,000 విలువైన చెక్కులను కమిషనర్ ఫజులుల్లా, వివిధ బ్యాంకుల ప్రతినిధులు కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్ ప్రతినిధులు, మెప్మా సీఎమ్మస్ సురేంద్ర, సీఓలు నారాయణమ్మ, చెంచులత, మెప్మా రీసోర్స్ పర్సన్స్, వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

## రెట్టింపు ఉత్సాహంతో భూగర్భ జలాల పెంపుకు కృషి చేయండి

**- మంత్రి ఆనం**



**నెల్లూరు - సూర్య వాస్తవం, నవంబర్ 21:** జల సంరక్షణలో భాగంగా వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాల పెంపుకు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయ రెడ్డి..డ్వామా పీడి గంగాభవానితో అన్నారు.ఈ నెల 18 (మంగళవారం) న న్యూఢిల్లీలో జరిగిన 'జల్ సంచయ్ %-% జన్ భగీదారీ' కార్యక్రమంలో వర్షపు నీటిని సంరక్షించి భూగర్భ జలాల పెంపునకు చేసిన కృషికి జాతీయ స్థాయి అవార్డును కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ గంగాభవాని కూడా పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డ్వామా పీడీ గంగాభవాని శుక్రవారం రాత్రి స్థానిక సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ సహకారం, సూచనలతో భూగర్భ జలాల పెంపుకు పనిచేసామని, జాతీయ స్థాయిలో అవార్డుతో పాటు రూ.25 లక్షల రూపాయల నగదు ప్రోత్సాహం జిల్లాకు వచ్చిందని డ్వామా పీడి అన్నారు. ఈ అవార్డు రాకతో రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి జిల్లాలో భూగర్భ జలాల పెంపుకు మరింత కృషి చేయాలని మంత్రి ఆనం అన్నారు.

## మధుసూదన్ రెడ్డికి శ్రద్ధాంజలి

**- మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నివాళులు**

**- నాయుడుపేట నేతలు పెద్దఎత్తున చేరి పుష్పాంజలి ఘటించారు**



**నాయుడుపేట - సూర్య వాస్తవం, నవంబర్ 21:** సీనియర్ నాయకులు, ప్రముఖ కాంట్రాక్టర్ జలదంకి మధుసూదన్ రెడ్డి మరణం పట్ల, సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ప్రభుత్వ గాఢ సంతాపం వ్యక్తం చేసి పార్థివదేహానికి నివాళులర్పించారు. అనారోగ్యంతో బాధపడుతూ చెన్నై అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన గురువారం సాయంత్రం కన్నుమూసిన విషయం తెలిసిన వెంటనే మాజీ ఎంపీ నాయుడుపేటకు చేరుకున్నారు. శుక్రవారం నాయుడుపేట పట్టణంలోని మాతృశ్రీ అపార్ట్మెంట్లో ఉన్న మధుసూదన్ రెడ్డి నివాసానికి వెళ్లిన నెలవల సుబ్రహ్మణ్యం, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తరువాత ఆయన సేవాస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, ప్రజలతో అతుక్కుపోయే తత్వం చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, టిడిపి నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి, కాపులూరు చక్రపాణి తదితరులు కూడా పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించారు. తరువాత మధుసూదన్ రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, ఈ దుఃఖసమయంలో భగవంతుడు వారికి మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## తిరుపతి జిల్లాలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా

**- వరుస ప్రమాదాలతో ప్రయాణికుల్లో భయాందోళనలు**



**పెళ్లకూరు - సూర్య వాస్తవం, నవంబర్ 21:** రాష్ట్రంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల ప్రమాదాలు వరుసగా జరుగుతున్న నేపథ్యంలో, తిరుపతి జిల్లాలో మరో ప్రమాదం చోటుచేసుకుంది. విజయవాడ నుండి బెంగళూరుకు బయలుదేరిన మార్నింగ్ స్టార్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు నాయుడుపేట - పూతలపట్టు జాతీయ రహదారిలోని దొడ్లవారిమిట్ట వద్ద తెల్లవారుజామున అదుపుతప్పి రోడ్డుపై బోల్తా పడింది. బస్సులో ప్రయాణిస్తున్న 21 మందిలో ఆరుగురు గాయపడ్డారు. బస్సు ముందుభాగం తీవ్రంగా దెబ్బతింది. సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని గాయపడ్డ వారిని నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో గాయపడిన వారు అంబేద్కర్ కోనసీమ జిల్లా మల్కిపురం గ్రామానికి చెందినవారని పోలీసులు గుర్తించారు. ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రమాద సమయం నాటికి బస్సు వేగంగా ప్రయాణిస్తుండగా డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బస్సు బోల్తా పడిందని తెలిపారు. రాత్రి వేళ రోడ్డుపై చిత్తడి ఉండటం, డ్రైవర్ అలసట లేదా నిర్లక్ష్యం కూడా కారణమై ఉండొచ్చని పెళ్లకూరు ఎస్సై నాగరాజు ప్రాథమికంగా తెలిపారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది. రాష్ట్రంలో వరుస బస్సు ప్రమాదాలు - భయంతో ప్రయాణిస్తున్న ప్రజలు: ఇటీవలి రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా రాత్రిపూట బస్సు ప్రమాదాలు పెరుగుతున్నాయి. డ్రైవర్ నిర్లక్ష్యం, మితిమీరిన వేగం, సర్వీసింగ్ లోపాలు, సమయానికి డ్యూటీలు మార్చకపోవడం వంటి అంశాలు ప్రధాన కారణాలుగా ప్రజలు చెబుతున్నారు. ప్రయాణికుల ప్రాణభద్రత కోసం ప్రభుత్వం కఠిన నిబంధనలు అమలు చేయాలని, రాత్రి బస్సులపై ప్రత్యేక తనిఖీలు పెంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అంతర్జాతీయ దత్తత మాసం



**గోరంట్ల - సూర్య వాస్తవం, నవంబర్ 21:** సత్య సాయి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రమీల ఆదేశాల మేరకు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి మహేష్ ఆదేశాల మేరకు సోమందేపల్లి ప్రాజెక్ట్ గోరంట్ల మండల పరిధిలో ఉన్నటువంటి గుడిసెలలో నివసిస్తున్న ప్రజలకు ఐసిడిఎస్ సిడిపి ఓ శాంత లక్ష్మి సూచనలతో సూపర్వైజర్ మణి అధ్యక్షతన కౌన్సిలర్ శివలత అంతర్జాతీయ దత్తతమాసం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు, ఇందులో చట్టపరమైన దత్తత గురించి మరియు పిల్లలు లేని దంపతులకి చట్టపరంగా పిల్లలను దత్తత తీసుకోవడం గురించి తెలియ జేశారు, సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ గురించి మరియు స్పెషలైజ్డ్ అడాప్షన్ ఏజెన్సీ గురించి గ్రామ ప్రజలకు పిల్లలను దత్తత తీసుకునే తల్లిదండ్రులు శారీరకంగా, మానసికంగా మరియు భావోద్వేగపరంగా స్థిరంగా, ఆర్థికంగా స్థోమత కలిగి ఉండాలి మరియు వారికి ఎటువంటి ప్రాణాంతకమైన వైద్య పరిస్థితి ఉండకూడదన్నారు,ఒంటరి మగ తల్లిదండ్రులు మగ బిడ్డను మాత్రమే దత్తత తీసుకోవచ్చన్నారు, ఒంటరి మహిళా తల్లిదండ్రులు ఏ లింగానికి చెందిన బిడ్డనైనా దత్తత తీసుకోవచ్చు. వివాహిత దంపతులు ఏ లింగానికి చెందిన బిడ్డనైనా దత్తత తీసుకోవచ్చు, వారికి ఇప్పటికే ఏ లింగానికి చెందిన బిడ్డ ఉన్నా లేకపోయినా దత్తత తీసుకోవచ్చన్నారు, పిల్లలను దత్తత తీసుకోవడానికి కావలసిన పత్రాలు దత్తత తీసుకునేవారి వ్యక్తిగత గుర్తింపు పత్రాలు, చిరునామా రుజువు, వివాహ ధృవీకరణ పత్రం (వివాహితులైతే), వైద్య ధృవీకరణ పత్రాలు, మరియు ఆదాయ రుజువు పత్రాలు అవగాహన కల్పించడం జరిగిందన్నారు, నిరాదరణలో ఉన్నటువంటి పిల్లలను మరియు ముళ్ళ పొదల్లోని, చెత్తకుప్పలలోను పిల్లలను గుర్తించిన వెంటనే గ్రామ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ యంత్రాంగాలకి తెలియజేయాలని, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి తెలియజేయాలని ప్రజలకి అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని నవవధువు ఆత్మహత్య



**మదనపల్లి - సూర్య వాస్తవం, నవంబర్ 21:** మదనపల్లెలో పెళ్లైన రెండు నెలలు కూడా తిరగకనే నవవధువు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం తీవ్ర కలకలం రేపుతోంది. ఘటనపై మదనపల్లి తాలూకా పోలీసుల కథనం.. బండకాడపల్లికు చెందిన లావణ్య(18) ని, మదనపల్లె పుంగునూరు రోడ్డు, బసినికొండ సాయిబాబా గుడికి ఎదురుగా కాపురం ఉండే వెంకటేష్ కు ఇచ్చి, రెండు నెలల క్రితం పెద్దలు పెళ్లి చేశారు. ఇంతలో ఏం జరిగిందో ఏమో.. అత్తగారి ఇంటిలోనే ఉరి వేసుకుని లావణ్య బలవన్మరణం చెందింది. నవవధువు ఆత్మహత్య చేసుకుందన్న విషయం తెలుసుకున్న మృతురాలి తల్లి దండ్రులు, ఇంటి వద్దకు చేరుకుని కన్నీరు నీరుగా విలపించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# కరువు రహిత రాష్ట్రమే సీఎం చంద్రబాబు లక్ష్యం

- కృష్ణా జలాలు తెచ్చి కుప్పం వాసుల దశాబ్దాల కల నెరవేర్చారు
- కుప్పానికి పరిశ్రమల రాకతో పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలి - ఉపాధి పొందడం కాదు ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలి
- 3 వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి








**కుప్పం - సూర్య వాస్తవం, నవంబర్ 21:** ఆంధ్రప్రదేశ్ ను కరువు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. కృష్ణా జలాలు తీసుకొచ్చి కుప్పం వాసుల దశాబ్దాల కల నెరవేర్చారని అన్నారు. మహిళలకు ఆర్థిక భద్రత అవసరమని, స్వయం ఉపాధి ద్వారా వారికి మరింత ఆదాయం లభిస్తుందని అన్నారు. 3 వ రోజు కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా పలు కార్యక్రమాల్లో నారా భువనేశ్వరి పాల్గొన్నారు.

**మహిళల ఆర్థిక ప్రగతికి చేయూత :** నడింపల్లి గ్రామంలో పర్యటించిన నారా భువనేశ్వరి ముందుగా గంగమ్మ దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. వారితో కలిసి కోలాటం ఆడారు. ఆపై వారిని ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలనే ఉద్దేశంతో చంద్రబాబు డ్వాక్రా స్థాపించారు. నేడు డ్వాక్రా మహిళలు బ్యాంకుల నుంచి

వేల కోట్ల రుణాలు తీసుకుని సకాలంలో చెల్లిస్తూ పారిశ్రామికవేత్తల స్థాయికి ఎదిగారు. మహిళలు తలుచుకుంటే ఏదైనా చేయగలరు. మన వల్ల ఏమీ కాదు అనే భావన నుంచి ముందు బయటకు రావాలి. ఎదురుదెబ్బలు తగులుతుంటాయి. వాటి నుంచి నేర్చుకుని మందుకు నడవాలి. మహిళల్లో ప్రతిభను వెలికితీసి వారికి సరైన శిక్షణ ఇవ్వడం ద్వారా పారిశ్రామిక వేత్తలుగా తయారుచేయడంలో ఎలీప్ చేస్తున్న కృషి అభినందనీయం. రమాదేవి ఆమె టీం సభ్యులంతా ఎలీప్ ద్వారా అనేకమంది మహిళలను ఔత్సాహిక పారిశ్రామివేత్తలుగా తీర్చిదిద్దారు. అలాగే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా కూడా మహిళల ఆర్థిక ప్రగతికి పాటుపడుతున్నాం. వారి స్వయం ఉపాధికి చేయూత అందిస్తున్నాం. టైలరింగ్, మగ్గం, చికెన్ కారీ వర్క్ లో శిక్షణ ఇస్తున్నాం. నడింపల్లిలో 198 మందికి పింఛను అందుతోంది. టిడ్కో కింద 62 గృహాలు, రూ.1.30 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించారు. తల్లికి వందనం పథకం కింద 155 మంది లబ్ధి పొందుతున్నారు. 147 మంది రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఆర్థిక సాయం అందింది.

**దేశంలో ఏపీ నెంబర్ వన్ గా నిలవాలి:** రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ విజయవంతంగా అమలు చేశారు. చంద్రబాబు దూరదృష్టితో కుప్పానికి నీటి కష్టాలు తీరాయి. కుప్పంలో ప్రతి గ్రామం పచ్చగా ఉండాలన్నదే ఆయన కోరిక. ఇటీవల కుప్పానికి 7 పరిశ్రమలు వచ్చాయి. త్వరలో మరో 8 సంస్థలు రాబోతున్నాయి. గత ఐదేళ్లలో ప్రజలు భయం గుప్పిట్లో బ్రతికారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ లభించింది. గంజాయిపై ఉక్కుపాదం మోపారు. మహిళల రక్షణ కల్పించడంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. మేము ఎంత చేసినా కుప్పం ప్రజల రుణం తీర్చుకోలేము. నేను నిజం గెలవాలి యాత్ర చేసినప్పుడు టీడీపీ కార్యకర్తలు, కుప్పం ప్రజల ఎంతో సహకరించారు. అలాగే 2024 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు తరపున నామినేషన్ వేయడానికి వచ్చినప్పుడు మీరు నాపై చూపిన అభిమానాన్ని మర్చిపోలేను.

**కృష్ణమ్మకు జలహారతి:** తుమ్మిసి పెద్ద చెరువు దగ్గర జల హారతి కార్యక్రమంలో నారా భువనేశ్వరి పాల్గొన్నారు. కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. అంతకుముందు శాంతిపురం నుంచి తుమ్మిసి వరకూ ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. మహిళా ప్రయాణికులతో ముచ్చటించారు. భువనేశ్వరి ఆర్టీసీ బస్సు ఎక్కగానే ఆధార్ తప్పనిసరి అని మహిళా కండెక్టర్ చెప్పింది. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్నావని మహిళా కండెక్టర్ ను భువనేశ్వరి అభినందించారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు, తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.





### మగ్గం ఉన్న అర్హులకు తుఫాన్ సమయంలో

# కోతను విధించినందుకు చేనేతల ధర్నా

**నెల్లూరు - సూర్య వాస్తవం, నవంబర్ 21:** చేనేత అధికారి రజిని నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ పొదలకూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద చేనేతలతో కలిసి బిజెపి నేత మిడతల రమేష్. చేనేత ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బుధవారపు బాలాజీ బైటయించి నిరసన తెలిపారు. ఈ ధర్నా లో బిజెపి నేత మిడతల రమేష్ మాట్లాడుతూ చేనేత అధికారి రజని విధులలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు.. విడతలు విడతలుగా సర్వేలు చేయడం ద్వారా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. జిల్లాలో చేనేత అధికారులు సక్రమంగా పనిచేస్తే చేనేతలు జిల్లాలో పలుప్రాంతాలలో రోడ్డెక్కిఆందోళన చేసే వారు కాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అర్హులైన చేనేతలను ఆదుకోమంటే అధికారులు నిర్లక్ష్యం వహించడం పట్ల నిరసన తెలుపు తున్నమన్నారు. చేనేత ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బుధవారపు బాలాజీ మాట్లాడుతూ. పొదలకూరు కాలనీలో 36 కుటుంబాలు మగ్గాల మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. వరుస వర్షాలు తుఫానులు వలన కార్మికులు రోజువారి పని కోల్పోయారు. చేనేత జోలి శాఖ అధికారిణి రజని మూడు మగ్గాలు ఉన్న వారు మాత్రమే తుఫాను సాయంకు



అర్హులని నివేదిక ఇచ్చింది. మిగతా మగ్గం కలిగిన వారు ఏ పాపం చేశారని వారిని అనర్హులుగా ప్రకటించారో జవాబు చెప్పాలని ధర్నా చేస్తున్నామన్నారు. జిల్లాలో చేనేత జోలి శాఖ అధికారుల వద్ద మగ్గాల గణాంకాలు లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ అధికారి నిర్లక్ష్య వైఖరి వల్ల భవిష్యత్తులో అనేక పథకాలు చేనేత కార్మికులు పూర్తిగా కోల్పోనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చింత గింజల సుబ్రమణ్యం. పూల ప్రశాంత్. చొప్ప వెంకటేశ్వర్లు. జానపాటి రామసుబ్బయ్య. ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (ASSOCIATE EDITOR -N.ARIF ALI ) CELL : 80740 10854